718) భైరవి

ప॥ అతడు భక్తసులభు డచ్యుతుదు। రాతిగుండెవాడు గాడు రంతు మాను దికను ॥

చ॥ జీవుడా వేసరకు చిత్తమా జడియకు ।దైవము గరుణించ దడవుగాదు ।
తోవచూపె మనకుతొల్లె ఆచార్యుడు । కావలసినట్లయ్యీ గలగకు డికను ॥

చ॥ కాలమా వేగిరించకు కర్మమా నన్ను మీరకు । పాలించ దైవానకు నే భార మికను ।
ఆలించి తిరుమంత్రమే ఆతని నన్ను గూరిచె- । వేలగాని అందాకా వేసరకు డికను ॥

చ॥ వెరవకు దేహమా వేసరకు ధ్యానమా । యెరిగి శ్రీవెంకటేశు డెడసిపోడు ।
తరి నిహపరము లితనిదాసు లిచ్చిరి । గురియైతి నిన్నిటికి గొంకకుడీ ఇకను ॥